నమస్తే తెలంగాణ
నిపుణ II Guide to Excellence
www.ntnews.com,
www.facebook.com/ntnipuna
పోటీ పరీక్షల ప్రత్యేకం
గురువారం 9 నవంబర్ 2023

ఏ సంస్కరణల ప్రకారం ముస్లింలకు ప్రత్యేక నియోజకవర్గాలు ఏర్పాటయ్యాయి?
మింటో మార్లే సంస్కరణలు

కలకత్తా, బాంబే, మద్రాస్‌లలో యూనివర్సిటీలు స్థాపించిన సంవత్సరం?
1857

కాన్పూర్‌లో 1857 తిరుగుబాటుకు నాయకత్వం వహించినవారు?
నానా సాహెబ్

ఝాన్సీలో జరిగిన 1857 తిరుగుబాటుకు నాయకత్వం వహించినవారు ఎవరు?
లక్ష్మీబాయి

# భారతదేశంలో మొట్టమొదటి శస్త్ర చికిత్స వైద్యుడు ఎవరు?

గ్రూప్స్ ప్రత్యేకం
జనరల్ స్టడీస్



1. **బ్లూ వాటర్ విధానాన్ని అనుసరించిన పోర్చుగీసు గవర్నర్?**
   1) వాస్కోడిగామా 2) అల్బ్ముకర్క్
   3) డిసౌజ
   4) ఫ్రాన్సిస్ -డి- అల్మిడా
2. **కింది వాటిని జతపరచండి?**
   **లిస్ట్-1 / లిస్ట్-2**
   1) జలియన్ వాలాబాగ్ ఎ) హేస్టింగ్స్
   2) రామదండు బి) వెల్లస్లీ
   3) సైన్యసహకార ఒడంబడిక సి) గోపాలకృష్ణయ్య
   4) పిండారీల అణచివేత డి) మైకేల్ ఓ డయ్యర్
   1) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి
   2) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
   3) 1-సి, 2-డి, 3-ఎ, 4-బి
   4) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
3. **1857 సిపాయిల తిరుగుబాటుకు కారణం ఏది?**
   1) ఆర్థిక కారణాలు
   2) రాజ్య సంక్రమణ
   3) సైన్య సహకారం
   4) తూటాల ఉపయోగం
4. **రామ్మోహన్ రాయ్‌కు రాజా అనే బిరుదు ఇచ్చిన మొఘలాయి చక్రవర్తి ఎవరు?**
   1) ఫరూక్ సియర్ 2) రెండో షా ఆలం
   3) రెండో అక్బర్ 4) మహ్మద్ షా
5. **వందేమాతరం మొదటిసారి ఏ భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో పాడటం జరిగింది?**
   1) 1896 కలకత్తా సమావేశం
   2) 1908 మద్రాసు సమావేశం
   3) 1895 పుణె సమావేశం
   4) 1899 లక్నో సమావేశం
6. **కింది వాటిలో గాంధీ ఇర్విన్ ఒడంబడికలో చేర్చని క్లాజులు ఏవి?**
   ఎ) ఆర్డినెన్స్‌లను, నేర విచారణలను ఉపసంహరించుకోవడం
   బి) అన్ని రకాల రాజకీయ ఖైదీలను విడుదల చేయడం
   సి) సత్యాగ్రహాల నుంచి స్వాధీనం చేసుకొన్న ఆస్తిని తిరిగి ఇచ్చేయడం
   డి) ఉప్పు సేకరించడానికి తయారు చేసుకోవడానికి సుంకం లేకుండా భారతీయులందరికీ అనుమతించడం
   **కింది సంకేతాలనుంచి సరైన సమాధానం ఎంపిక చేసుకోండి**
   1) బి 2) ఎ, బి
   3) బి, సి 4) ఎ
7. **రెండో తరైన్ యుద్ధం ఏ సంవత్సరంలో జరిగింది?**
   1) క్రీ.శ. 1191 2) క్రీ.శ.1206
   3) క్రీ.శ.1292 4) క్రీ.శ.1192
8. **అబ్దుల్ రజాక్ ఎవరి కాలంలో విజయనగర రాజ్యాన్ని సందర్శించాడు?**
   1) దేవరాయ-2 2) దేవరాయ-1
   3) కృష్ణదేవరాయలు
   4) తిరుమల రాయలు
9. **భక్తి ఉద్యమం ప్రారంభ ప్రతిపాదకుడు?**
   1) రామానుజ 2) నింబార్కర్
   3) మాధవాచార్య 4) రామానంద్
10. **జతపరచండి?**
    1) మీరా హైదర్ ఎ) తారిక్-ఇ-రషీదీ
    2) ముల్లా షరఫ్ బి) జాఫర్ నామా
    3) బాబర్ సి) తుజుక్-ఇ-బాబరీ
    1) 1-ఎ, 2-బి, 3-సి
    2) 1-ఎ, 2-సి, 3-బి
    3) 1-బి, 2-ఎ, 3-సి
    4) 1-సి, 2-బి, 3-ఎ
11. **ప్రపంచంలోనే మొట్టమొదటి టైడల్ ఓడ రేవుగా చరిత్రకారులు దేన్ని పేర్కొన్నారు?**
    1) విశాఖపట్నం 2) లోథాల్
    3) పారాదీప్ 4) ముంబయి
12. **పార్శ్వనాథుడికి సంబంధించి కింది వాటిలో సరైన వాక్యం ఏది?**
    1) కాశీ రాజ్యానికి చెందిన వాడు
    2) వర్ధమానుడి కంటే 250 ఏళ్ల ముందు జీవించాడు
    3) పార్శ్వనాథుడి తల్లిదండ్రులు - అశ్వసేనుడు వామలాదేవి
    4) పైవన్నీ
13. **కింది వాటిని జతపరచండి?**
    **జాబితా-1 / జాబితా -2**
    ఎ) కోసల 1) వైశాలి
    బి) లిచ్ఛవి 2) కౌశాంబి
    సి) వత్స 3) విరాటనగరం
    డి) మత్స్య 4) శ్రావస్తి
    1) ఎ-4, బి-1, సి-2, డి-3
    2) ఎ-3, బి-2, సి-4, డి-1
    3) ఎ-1, బి-3, సి-2, డి-4
    4) ఎ-2, బి-4, సి-1, డి-3
14. **భారతదేశంలో మొట్టమొదటి శస్త్ర చికిత్స వైద్యుడు ఎవరు?**
    1) సుశ్రుతుడు బి) ధన్వంతరి
    3) వాగ్భటుడు 4) పాలకాశ్యపుడు
15. **దశావతార దేవాలయం(ఎల్లోరా) నిర్మాత ఎవరు?**
    1) దంతిదుర్గుడు 2) మొదటి కృష్ణుడు
    3) రెండో కృష్ణుడు 4) గోవిందుడు
16. **మోతీలాల్ నెహ్రూ నివేదిక ఏ సంవత్సరంలో వెలువడింది?**
    1) 1927 2) 1928
    3) 1959 4) 1930
17. **అమెరికా రాజ్యాంగం నుంచి భారత రాజ్యాంగంలోకి స్వీకరించిన అంశాలకు సంబంధించి కింది వాటిలో సరైనవి?**
    ఎ) రాష్ట్రపతిని తొలగించే పద్ధతి మహాభియోగ తీర్మానం
    బి) న్యాయ సమీక్షాధికారం, ప్రాథమిక హక్కులు
    సి) రాజ్యాంగ ప్రవేశిక
    డి) లిఖిత రాజ్యాంగం
    1) ఎ, బి, సి, డి 2) బి, సి, డి
    3) సి, డి 4) బి, సి
18. **భారత రాజ్యాంగ ప్రవేశికను ఏ రాజ్యాంగ సవరణ ద్వారా సవరించారు?**
    1) 44వ రాజ్యాంగ సవరణ చట్టం
    2) 42వ రాజ్యాంగ సవరణ చట్టం
    3) 56వ రాజ్యాంగ సవరణ చట్టం
    4) ఇది సవరించబడలేదు
19. **భారత రాజ్యాంగం?**
    1) ఏక పౌరసత్వాన్ని కల్పిస్తుంది
    2) ద్వంద్వ పౌరసత్వాన్ని కల్పిస్తుంది
    3) పౌరసత్వం గురించి ఎలాంటి అంశాలను పేర్కొనలేదు
    4) బహుళ పౌరసత్వ కల్పన
20. **కింది వాటిలో రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కుల జాబితా నుంచి తొలగించిన హక్కు ఏది?**
    1) దోపిడీని నిరోధించే హక్కు
    2) ఆస్తిహక్కు
    3) మతస్వాతంత్ర్యపు హక్కు
    4) మాట్లాడే హక్కు
21. **ఆదేశిక సూత్రాలకు జతచేసిన సామ్యవాద భావనలు ఏవి?**
    ఎ) సంపద కేంద్రీకరణను నిరోధించటం
    బి) పని హక్కు కార్యనిర్వాహక శాఖ నుంచి న్యాయవ్యవస్థను వేరు చేయటం
    సి) శాస్త్రీయ పద్ధతుల్లో వ్యవసాయాన్ని నిర్వహించటం
    1) ఎ, బి 2) ఎ, బి, సి
    3) బి, సి 4) పైవన్నీ
22. **ఒక పౌరుని ప్రాథమిక విధుల్లో ఉన్నవి ఏవి?**
    1) రాజ్యాంగాన్ని, జాతీయ పతాకాన్ని, జాతీయ గీతాన్ని గౌరవించడం
    2) రాష్ట్రపతిని గౌరవించడం
    3) ప్రభుత్వాన్ని గౌరవించడం
    4) పైవన్నీ
23. **కింది పదవుల్లో దేనితో ప్రధానమంత్రి పదవిని పోల్చి చూడవచ్చు?**
    ఎ) క్యాబినెట్ అధినేత
    బి) విదేశీ సంబంధాల విషయాలపై ముఖ్య ప్రతినిధి
    సి) రాజ్య అధిపతి
    డి) పార్లమెంట్ నాయకుడు
    1) ఎ, సి 2) సి, డి
    3) ఎ, బి, సి 4) ఎ, బి, డి
24. **ఒక బిల్లును ద్రవ్యబిల్లుగా నిర్ధారించే అధికారం ఎవరి చేతుల్లో ఉంది?**
    1) లోక్‌సభ స్పీకర్ 2) భారత రాష్ట్రపతి
    3) ఆర్థిక శాఖమంత్రి 4) ప్రధానమంత్రి
25. **సుప్రీంకోర్టు న్యాయమూర్తుల జీతభత్యాలకు సంబంధించి కింది వాటిలో సరికాని అంశం ఏది?**
    1) వీరి జీతభత్యాల గురించి రెండో షెడ్యూల్‌లో పేర్కొన్నారు
    2) ఆర్థిక అత్యవసర పరిస్థితుల్లో వారి జీత భత్యాలు తగ్గించవచ్చు
    3) వీరి జీతభత్యాలను రాష్ట్రపతి నిర్ణయిస్తాడు
    4) వీరి జీత భత్యాలను కేంద్ర సంఘటిత నిధి నుంచి చెల్లిస్తారు
26. **భారత యూనియన్ నుంచి రాష్ట్రం ఏర్పాటును నిషేధించడమైంది?**
    1) రాజ్యాంగ (16వ సవరణ) చట్టం 1963
    2) రాజ్యాంగ 22వ సవరణ చట్టం 1969
    3) రాజ్యాంగ 29వ సవరణ చట్టం 1972
    4) రాజ్యాంగ 35వ సవరణ చట్టం 1974
27. **కింది వాటిలో పంచాయతీల కాల పరిమితిని 4 సంవత్సరాలుగా సిఫారసు చేసిన కమిటీ?**
    1) బల్వంత్‌రాయ్ కమిటీ
    2) అశోక్‌మెహతా కమిటీ
    3) ఎల్.ఎం. సింఘ్వీ కమిటీ
    4) పైవేవీకాదు
28. **కంప్ట్రోలర్, ఆడిటర్ జనరల్‌గా వ్యవహరించేది?**
    1) ప్రజల స్వేచ్ఛా రక్షకుడిగా
    2) పబ్లిక్ ఫైనాన్స్ సంరక్షకుడు
    3) ప్రభుత్వ ముఖ్య న్యాయ సలహాదారుడుగా
    4) పై అన్నింటికీ రక్షకుడిగా
29. **పోలింగ్ బూత్, ఆక్రమణలకు సంబంధించి కింది వాటిని పరిశీలించండి?**
    ఎ) ఓటర్లు ఓటు వేసిన తర్వాత పెట్టెలను తీసివేయడం
    బి) అసలు ఓటర్లను ఓటు వేయకుండా నిరోధించడం
    సి) ప్రతిపక్ష అభ్యర్థిపై దాడి చేయడం
    డి) బూత్‌లను ఆక్రమించుకునే వారిని అరెస్ట్ చేసి రెండు సంవత్సరాలు నిర్బంధించవచ్చు
    1) ఎ, బి, సి 2) ఎ, బి, సి, డి
    3) బి, సి 4) ఎ, బి, డి
30. **కింది వాక్యాలను పరిశీలించండి?**
    ఎ) కేంద్రంలో స్త్రీ సంక్షేమశాఖను 1995లో ఏర్పాటు చేశారు
    బి) ఆర్టికల్ 23 మహిళా సంక్షేమం గురించి పేర్కొంటుంది
    **పై స్టేట్‌మెంట్ల సరైనవి ఏవి?**
    1) ఎ 2) బి
    3) ఎ, బి 4) ఏదీకాదు
31. **డాప్లర్ ఫలితం అనువర్తనం కానిది?**
    1) వాహనాల వేగాన్ని లెక్కించే స్పీడ్‌గన్ అనే పరికరం పనిచేయడం
    2) తుఫానుల ఉనికిని ముందుగా తెలుసుకోవడం
    3) సూర్యుడి ఆత్మభ్రమణ దిశ, శని గ్రహం చుట్టూ ఉన్న రంగుల వలయాలను తెలుసుకోవడం
    4) శరీరంలోని ఎముకలను పరిశీలించడం
32. **ఎ) తెల్లని కాంతి పట్టకం గుండా ప్రసరించినపుడు వివిధ రంగులుగా విడిపోవడం కాంతి పరిక్షేపణం**
    బి) ఒక కణం తాను శోషించుకున్న శక్తిలో కొంత భాగాన్ని ఉద్గారం చేయడం కాంతి నిక్షేపణం
    **పైవాటిలోసరైనవి ఏవి?**
    1) ఎ 2) బి
    3) ఎ, బి 4) ఏవీకావు
33. **కటక సామర్థ్యాన్ని కొలిచే యూనిట్లు?**
    1) సెం.మీ 2) మీటర్లు
    3) డయాప్టర్‌లు 4) ఆంగ్‌స్ట్రామ్‌లు
34. **బల్బు ఫిలమెంట్ బాగా వేడెక్కుతుంది కానీ దాన్ని పట్టుకొనే కొనలు అంతగా వేడెక్కక పోవడానికి కారణం?**
    1) అవి అధిక నిరోధాన్ని కలిగి ఉండటం
    2) అవి అల్ప నిరోధాన్ని కలిగి ఉండటం
    3) అవి ఉష్ణ బంధకాలు కావడం
    4) అవి విద్యుత్ బంధకాలు కావడం
35. **స్టెప్‌డౌన్ ట్రాన్స్‌ఫార్మర్‌కి సంబంధించి సరికానిది ఏది?**
    ఎ) ఓల్టేజీ ఎక్కువ నుంచి తక్కువకు సరఫరా అవుతుంది
    బి) ఇండ్లలో విద్యుత్ కోసం వాడతారు
    సి) దీన్ని విద్యుత్ ఉత్పాదన కేంద్రాల్లో వినియోగిస్తారు
    1) ఎ, సి 2) బి, సి 3) బి 4) సి
36. **అయస్కాంత ధృవాల్లాంటి రెండు వస్తువుల మధ్యగల వికర్షణశక్తి?**
    1) వాటి మధ్య ఉన్న దూరానికి ప్రత్యక్ష అనులోమానుపాతంలో ఉంటుంది
    2) ఆ రెండింటి మధ్య దూరం వర్గానికి ప్రత్యక్ష అనులోమానుపాతంలో ఉంటుంది
    3) ఆ రెండింటి మధ్య దూరం వర్గానికి విలోమానుపాతంలో ఉంటుంది
    4) వీటిలో ఏదీకాదు

## I పేజీ తరువాయి

- కొవ్వొత్తిని మండించినపుడు మంటలోని అతిబాహ్య ప్రాంతం పారదర్శకంగా నీలిరంగులో ఉంటుంది.
- అగ్గిపెట్టె గరుకు తలంపై ఉండే మిశ్రమం గాజుపొడి, ఎర్ర ఫాస్పరస్.
- అగ్గిపుల్ల తల భాగంలో ఉండే పదార్థాలు అంటిమొని ట్రై సల్ఫైడ్, నీటి ఆవిరి.
- మూసి ఉన్న గదిలో నేలబొగ్గును మండించినపుడు విడుదలయ్యే వాయువు కార్బన్ మోనాక్సైడ్.
- కొవ్వొత్తిని మండించినపుడు మైనం భాష్పంగా మారి మండుతుంది.
- నూనెలు, విద్యుత్ పరికరాలు మండుతున్నపుడు ఆర్పడానికి ఉత్పన్నమైనది $CO_2$
- స్ఫటిక రూపాల్లో ఉండే కార్బన్ రూపాంతరాలు డైమండ్,గ్రాఫైట్.
- కొవ్వొత్తి మంటల్లో చీకటి ప్రాంతంలో ఉష్ణోగ్రత అత్యల్పం. అత్యధిక కెలోరిఫిక్ విలువ గల ఇంధనం హైడ్రోజన్.
- కిరోసిన్, స్టవ్‌లకు, బున్‌సెన్ బర్నర్‌లకు చిన్న రంధ్రాలు ఆక్సిజన్ కొరకు ఉంటాయి.
- కెలోరిఫిక్ విలువకు ప్రమాణాలు కిలోజౌల్/కిలోగ్రామ్.
- స్వతఃసిద్ధ దహనం చెందకుండా ఉండటానికి సోడియంను కిరోసిన్‌లో నిల్వ ఉంచుతారు.

| ఇంధనం | కెలోరిఫిక్ విలువ (KJ/Kg) |
|---|---|
| పెట్రోలు | 45,000 |
| డీజిల్ | 45,000 |
| CNG | 50,000 |
| LPG | 55,000 |
| హైడ్రోజన్ | 1,50,000 |
| బయోగ్యాస్ | 35,000 - 40,000 |
| కర్ర/చెక్క | 17,000 - 22,000 |
| పిడకలు | 6,000 -8,000 |
| బొగ్గు | 25,000 -30,000 |

## సమాధానాలు

| | | | |
|---|---|---|---|
| 1-4 | 2-2 | 3-4 | 4-3 |
| 5-1 | 6-3 | 7-4 | 8-1 |
| 9-1 | 10-1 | 11-2 | 12-4 |
| 13-1 | 14-1 | 15-1 | 16-2 |
| 17-1 | 18-2 | 19-1 | 20-2 |
| 21-1 | 22-1 | 23-4 | 24-1 |
| 25-3 | 26-1 | 27-2 | 28-2 |
| 29-1 | 30-2 | 31-4 | 32-4 |
| 33-3 | 34-2 | 35-4 | 36-3 |

టాపర్స్ ఇన్‌స్టిట్యూట్,
దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్